

# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 27 డిసెంబరు 2024


## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధం



- మెదక్ జిల్లా నుండి 365 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు



సర్వం సిద్ధం ● డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు.

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

## నూతన డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి పొందిన మూడ్ కిషన్

-ఘనంగా సన్మానించిన తాండవాసులు



మిగతా 4లో

## గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అభినందనీయం :ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- రుద్రారం గ్రామంలో ఒక కోటి 68 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





మిగతా 5లో

## ఎస్సై సాయికి కడసారి వీడ్కోలు :శోక సంద్రోహంలో కొల్చారం



మిగతా 8లో

# చేర్యాలలో ఘనంగా సీపీఐ శతజయంతి వార్షికోత్సవాలు

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్

చేర్యాల : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కి వంద సంవత్సరాల సుదీర్ఘమైన పోరాట చరిత్ర గలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం చేర్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. నిరంతరం స్థానిక సమస్యలతో పాటు అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి



సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, మల్లిగారి నర్సింహులు, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వెలుగల యాదగిరి, బంగారు ప్రేమ్ కుమార్, బోయిని రాజు, ఎర్ర అశోక్, చేరాల స్వామి దాసు, మేనేపల్లి కిష్టయ్య, నంగి సత్తయ్య, బియ్య బాల రాజు, ఉడుత సత్యనారాయణ, దుబ్బాక బాల నర్సు, దుబ్బాక బుచ్చయ్య, దుబ్బాక ఎల్లవా, గాజుల గాజుల మూరండయ్య, మేడమైన బాల నర్సు, చాప స్వామి, వంగపల్లి వెంకటయ్య, కొక్కొండ సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, ఎండీ. అజీమ్, కనుకయ్య, కనక రెడ్డి, లేగల అరుణ్, కొక్కొండ నాగరాజు, గర్నపల్లి సురేష్, కొక్కొండ నరేష్, కొక్కొండ రాజయ్య, లేగల బాల నర్సు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్

## అసోసియేషన్ సంగారెడ్డి డివిజన్ ఎన్నికలు



సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (TRESA) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు ఉత్తర్వుల మేరకు సంగారెడ్డి డివిజన్ ఎన్నికలు జరిపారు. కె. బాకయ్య ఎన్నికల అధికారి నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపి ఏ. వీరేషం అధ్యక్షులు, వి.సంగ్రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జి. హరిశ్చంద్రప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు యం.మల్లికార్జున్, ట్రెజరర్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి, రంగాధర్ తాసిల్దార్, కరణ్ కుమార్, దశరథ్, బాలరాజ్, ఈశ్వర్, జవేర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి మృతికి మున్సిపల్ చైర్మన్ భాధ్యత వహించాలి



సిద్ధిపేట:మేజర్ న్యూస్: మచ్చవాని కుంటలో మునిగి మృతి చెందిన బాలుడు అల్లెపు తేజ కుమార్ మరణానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ ముంజుల రాజనర్సు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు సిద్దిపేట స్థానిక పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్.సిద్దిపేట పట్టణం స్థానిక 14వ వార్డు లెక్చరర్స్ కాలనీకి చెందిన అల్లేపు తేజ కుమార్ పదకొండేళ్ల బాలుడు ఈనెల 23న గాలిపటం ఎగరేసుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు మచ్చవాని కుంటలో జారిపడి చనిపోయాడని ఆ మచ్చవాని కుంటలో మొత్తం గుర్రపు డెక్క పేరుకుపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని దీనికి స్థానిక మున్సిపల్ చైర్మన్ బాధ్యత వహించి తేజ కుటుంబ సభ్యులకు డెబ్బై లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అత్తు ఇమామ్.తేజ ఇంటికి వెళ్లి తేజ కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపం తెలిపారు.తక్షణ సాయంగా ఐదు వేల రూపాయలు నగదు అందజేసి తేజ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సంఘటనకు సంబంధించిన విషయాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,దామోదర రాజనర్సింహలతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.చనిపోయిన బాలుడి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాసుద్దీన్,అనిల్, ఫయాజ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుగులో బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండల కేంద్రంలో బిజెపి సంస్థ గత ఎలక్షన్స్ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు రిటర్నింగ్ అధికారి దండ్యాల బిక్షపతి రెడ్డి ఆధ్వర్యంలోజరిగినటువంటి కడవేరుగు గ్రామ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులుగా 53 వ బూత్ అధ్యక్షుడుగా కాసుల మల్లేశం గారు 54 వ బూత్ అధ్యక్షులుగా చల్ల బాల్ రెడ్డి గారు 55వ బూత్ అధ్యక్షులుగా జాలిగామ రమేష్ గారు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇటీ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మండల కన్వీనర్ ముచ్చంతల సిద్ధారెడ్డి సభ్యత కోకన్వీనర్ ముష్మిర్ నర్సింలు గ్రామ సీనియర్ నాయకులు మడికొండ శ్రీనివాసరావు బయ్యారపు యాదగిరి గౌడ్ నరుకుల విజయకుమార్ గర్నపల్లి సందీప్ పొన్నం మహేందర్ గర్నపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా : ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఉన్న బడ్జెట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు గురువారం రోజున మేజర్ న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ అన్నారు. ఈ నెల 24 నాడు రాత్రి జిల్లా లోని అక్బర్ పేట/ భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలోని గోల్కొండ మోడల్ స్కూల్ కు చెందిన వాహనాలకు నిప్పు పెట్టిన విషయంలో తీవ్రంగా స్పందించారు. ఈ నెల 25 న బాధిత కరస్పాండెంట్ ను పరామర్శించి ఓదార్చి భరోసా కల్పించినట్లు తెలిపారు.నిప్పంటుకున్న వాహనాన్ని పరిశీలించినట్లు తెలిపారు. నిప్పంటించడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే నిందితులను పట్టుకునే దిశగా చర్యలు వేగవంతం చేయాలనీ సిద్ధిపేట మధు తో ఫోన్ ద్వారా కోరినట్లు తెలిపారు.నిందితున్ని త్వరలోనే గుర్తించే దిశగా



చర్యలు వేగవంతం చేసినట్లు ఏసిపి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు

మిరుదొడ్డి,మేజర్ న్యూస్: పిల్లలు గంజాయి మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరనీ హెడ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ అన్నారు.సిపి ఆదేశాల మేరకు గురువారం రోజున మండల కేంద్రంలో అనుమాన ప్రాంతాలలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.పాన్ డబ్బాలలో కిరాణా షాపులలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే



అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా మిరుదొడ్డి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, మిడిదొడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఐక్యవేదిక కుకునూరుపల్లి

## మండల అధ్యక్షుడుగా మధురి బాలకిషన్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: తెలంగాణ చేనేత ఐక్యవేదిక కుకునూరుపల్లి మండలాధ్యక్షులుగా మధురి బాలకిషన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మధురి బాలకిషన్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాకోలు వీర మోహన్ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ తనను పాలెం మండల అధ్యక్షుడు నియమించారని తెలిపారు. ప్రత్యక్ష సమాజంలో తన సేవలను గుర్తించి చేనేత కార్మికులకు అటు ప్రభుత్వం ద్వారా మరింత సహాయ సహకారాలు అందే విధంగా తాను సాయశక్తులకు కృషి చేస్తానని తెలిపారు తనకు బాధ్యతలు రావడానికి కారకులైన రాష్ట్ర అధ్యక్షులకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో అష్టమ మహామండల పడిపూజ



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి అష్టమ మహామండల పడిపూజ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల- ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని అర్మూర్ కు చెందిన బాల్యంపల్లి సుబ్బారావు గురుస్వామి వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు ఉదయం పంచామృతాభిషేషం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వేదికపై గణపతి, లక్ష్మీదేవి సమేత అయ్యప్పస్వామి ఉత్సవమూర్తులను సాయంత్రం ఆశీనులు గావించి, ప్రత్యేకంగా అలంకరించారు. పడిపూజలో భాగంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. పూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలపించిన భక్తి గీతాల పాటలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార-ుమోగింది. మహా మంగళహారతి నివేదన అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షధారులకు ,భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ఆల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# పాండురంగ ఆశ్రమ క్యాలెండర్ ఆవిష్కరణ

మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని గాగిలాపూర్ బైరాన్ పల్లి గ్రామాలలో గురువారం నగర సంకీర్తన సమాజం ఆధ్వర్యంలో బావనందాపురం పాండురంగ ఆశ్రమ క్యాలెండర్ ను మద్దూర్ రామాలయం, గాగిలాపూర్ కాళికామాత ఆశ్రమం, బైరాన్ పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో నగర సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. పాండురంగ ఆశ్రమం సంకల్పించిన శతకోటి హరే రామ హరే కృష్ణ నామయజ్ఞంలో భాగంగా ప్రతి ఏకాదశిని పురస్కరించుకొని గ్రామాలలో నగర సంకీర్తన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నట్టు నగర సంకీర్తన సమాజం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు తిగుళ్ల రామ్మూర్తి శర్మ, పార్నంది ఆంజనేయ శర్మ, తాటికొండ ఆగాచారి, పానుగంటి తిరుపతయ్య, తాటికొండ అజయ్ లతో పాటు గ్రామ-స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో ముగ్గురు అరెస్టు



### సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న పోలీసులు

**- వివరాలు వెల్లడించిన డిఎస్పీ సత్తయ్య గౌడ్**

కొండాపూర్(మేజర్ న్యూస్): మునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే పక్కన వున్న తాజ్ ధాబా వద్ద 10 లక్షల రూపాయలు దొంగలించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. అబ్దుల్ వాజీద్, కారు డ్రైవర్ ఖురేషి తో పాటు మరో స్నేహితుడు కలిసి ఈ నెల 16 వ తేదీ కర్ణాటక లోని బసవ కళ్యాణ్ లో ప్లాట్ ను విక్రయించేందుకు 10 లక్షల రూపాయలను తీసుకొని బయలుదేరారు. ఖురేషి ఈ విషయంపై ముందుగానే తన స్నేహితులైనటువంటి అబ్దుల్ వహీద్,రహీమ్ ఖాన్ లకు సమాచారం అందించి, మునిపల్లి లోని తాజ్ దాబ వద్ద ఉండాలని చెప్పాడన్నారు. అనుకున్న ప్రకారమే తాజ్ దాబా వద్ద టిఫిన్ చేసేందుకు కారు నూ పార్క్ చేయగా అక్కడే వేచి ఉన్న ఇద్దరు కారు లో నుండి రూ 10 లక్షలను తీసుకొని పరారయ్యారని తెలిపారు. అబ్దుల్ వాజీద్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా అక్కడ ఉన్న సీసీ కెమెరాల సహాయముతో నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గురువారం హైదరాబాద్ లో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించేందుకు కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ,కొండాపూర్ పిఎస్, కానిస్టేబుళ్లు హనీఫ్, పాండు, సునీల్ లను కొండాపూర్ సిఐ డి వెంకటేష్ లను అభినందించారు.

## లింగంపల్లి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన టి సొసైటీ సెక్రెటరీ



మునిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను గురువారం నాడు టిఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రమణ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మెనూలో ఏమి ఉన్నాయి.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అంటూ పాఠశాల ప్రిన్సిపాల్ సురభి చైతన్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధి, పరిరక్షణ, పరిశుభ్రతపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట గురుకుల పాఠశాల అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## పేదింటి పెళ్ళిల్లకు అండగా నిలుస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామానికి చెందిన గాండ్ల మల్లేష్ లావణ్య కూతురు ప్రసన్న వివాహానికి అలాగే వెంకటాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన మన్నే నిర్మలమ్మ నర్సయ్య గారి కుమార్తె ల వివాహానికి పుస్తె మెట్టెలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి సహకారం తో అందించడం జరిగిందని వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ ఖాజీపేట రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్త, బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, కౌడిపల్లి మండల అధ్యక్షులు రాకేష్ గారు గొల్లబాలింగం, వనమాల రాజు, మాజీ సర్పంచ్ గంగా గౌడ్, చాకలి బిక్షపతి, చాకలి నాగరాజు, భాగవతం భూషణం, వనమాల నర్సింలు, గాండ్ల చిన్న మల్లేష్, కొన్నాల ప్రకాష్ కొన్నాల శేకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్: కోహెడ మండల కేంద్రం లో భారత కమ్యునిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో సీపీఐ జెండా ను ఆవిష్కరించిన మండల కార్యదర్శి ముంజ గోపి. ఈ కార్యక్రమం లో సీపీఐ మండలసహాయ కార్యదర్శి బొనగిరి శంకర్,బండారీ లక్ష్మణ్,గాజుల రాజేశం,వేల్పుల మల్లయ్య,చల్ల సతిరెడ్డి,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచుకు పుస్తె మట్టెలు అందజేత



మద్దూరు/దూళ్మిట్ట,మేజర్ న్యూస్: మండలంలోని జాలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గూడెల్లి సత్తెమ్మ కనకయ్యల చిన్న కుమార్తె కళ్యాణి వివాహానికి గ్రామ తాజా మాజీ ఎంపిటిసి చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ దంపతులు చూస్తే మట్టలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ గౌడ్, మాజీ సర్పంచ్ బూర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ నర్మెట్ట కనకయ్య, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, లింగాల సాగర్, పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఆవుల రాజిరెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన తర్వాత కొల్చారం మండల కిష్టాపూర్ గ్రామంలో సమీప పొలంలో ఫ్లెక్సీ తీయబోయి కరెంటు షాక్ తగిలి మరణించిన వ్యక్తులకు తక్షణ సహాయ నిమిత్తం మృతుల కుటుంబాలకు 25 వేల ఆర్థిక సహాయం అందించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి . తక్షణ సహాయం నిమిత్తం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గంగసానీ మహేశ్వర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ గోదావరి సమక్షంలో నగదు మొత్తాన్ని మృతుల కుటుంబాల సభ్యులకు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది శ్రీశైలం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసన్న గారి నరస గౌడ్ కోళ్ల సత్యం ఇందూరు శ్రీనివాస్. అక్కిం శ్యం. పెద్ది శ్రీనివాస్. గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధం

- మెదక్ జిల్లా నుండి 365 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం
- డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు.

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్రస్థాయి క్రీడా పోటీలపై జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది అని తెలిపారు.మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలులి ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నందుకు శుభపరిణామంగా పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా మెదక్ నుండి యువతి యువకుల కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, ఫుట్బాల్ , టేబుల్ టెన్నిస్ మరియు అత్య - పత్య క్రీడాకారులు గురువారం రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడానికి పంపించడం జరిగిందని అన్నారు. వీరందరూ మహబూబ్నగర్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని చెప్పారు.ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స్, ఆత్యాపాత్య, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కరాటే, ఖో-ఖో, కిక్ బాక్సింగ్, ఉషు, బాక్సింగ్, సేపక్ తక్ర, సాఫ్ట్ బాల్, యోగ మరియు టేబుల్ టెన్నిస్ క్రీడలలో బాలబాలికలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు . అన్ని క్రీడలలో కలిపి మొత్తం 199 మంది బాలికలు 168 మంది బాలురు మొత్తం 367 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని వివరించారు. . ఈరోజు జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులు 12 మంది బాలురు 12 మంది బాలికలు మొత్తం 24 మంది క్రీడాకారులతో కూడిన జిల్లా జట్టు తో పాటు 2 టీం మేనేజర్ మరియు కోచ్లు ఉన్నారని తెలిపారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీలి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. ముందుకు పోతున్నామన్నారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో.. పనిచేస్తున్నామన్నారు.పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న



సంకల్పంతో.. పగడ్బందీగా ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామన్నారు.రాష్ట్రస్థాయి-ంలో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని లిగేమ్స్ మేనేజ్మెంట్ సిస్టంలి ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. అని కలెక్టర్ వివరించారు.ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయన్నారు. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత అన్నారు.ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కాంప్లెక్స్ ఆవరణలో సురభి మల్టీస్పెషాలిటీ, మెడికల్ కళాశాల సౌజన్యంతో గురువారం లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ పీఆర్వో పర్శరాములు మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరం నిరుపేదలకు వరమని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సుమారు మూడు వందలకు పైగా రోగులు క్యాంపుకు హాజరై రక్త పరీక్షలు,మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అలాగే ఆపరేషన్ అవసరమైనవారికి హాస్పిటల్కు రిఫర్ చేయడంతో పాటు ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెనేజ్మెంట్ వెంకటేశ్వరరావు, దేవులపల్లి రాజు, లయన్స్క్లబ్ అధ్యక్షుడు సంతోష్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, బోయిని జయరాజ్, వేల్పుల వెంకటస్వామి,బందెల బాలకిషన్, మంద శ్రీనాథ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, బాలవికాస సిబ్బంది బందెల సుజాత, వట్టి సుజాత,అనమేరి,గాదె సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివస్



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గురువారం నాడు కౌడిపల్లి సిక్ సిక్లీగర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీర్ బాల్ దివస్ జిల్లా సంఘం అధ్యక్షుడు కిచ్చి షేర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట మార్కెట్ నుండి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబా జోరవర్సింగ్ మరియు బాబా ఫతేసింగ్ వీరిద్దరి 319 వ వర్ధంతి అన్నారు. ప్రపంచ చరిత్రలో ఈ డిసెంబర్ చివరి వారాన్ని అమరవీరుల వారోత్సవంగా జరుపుకుంటారు. డిసెంబర్ చివరి వారంలో, భక్తులు నేలపై పడుకునే ఆచారం ఉంది, ఎందుకంటే మాతా గుజ్రీ జీ డిసెంబర్ 25వ తేదీ రాత్రి ఇద్దరు చిన్న సాహిబ్జాదేలతో కలిసి సిర్హింద్ కోటలోని శీతల గోపురంలో వజీర్ ఖాన్ ఆధీనంలో గడిపారు. డిసెంబరు 26న పిల్లలిద్దరూ అమరులయ్యారు. మాతా గుజ్రీ జీ కూడా 27న తన జీవితాన్ని త్యాగం చేశారు. అలాగే గురుద్వార్ టెంపుల్ కావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ వీర్ సింగ్ తో పాటు గ్యాన్ సింగ్, షంషీర్ సింగ్, అనూ సింగ్, అజయ్ సింగ్, సంతోష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ కమిషనర్గా పదోన్నతి పొందిన మూడ్ కిషన్

### -ఘనంగా సన్మానించిన తాండవాసులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణ సమీపంలోని కొండాపూర్ హనుమాన్ మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సంత్ సంగ్రామ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్న నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ట్రాన్స్పోర్ట్ మూడు కిషన్ అనంతరం కిషన్ కి నూతన కమిషనర్ ఆఫ్ ట్రాన్స్పోర్ట్ పదోన్నతి పొందిన శుభ సందర్భంగా నారాయణఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మి బాయి రవీందర్ నాయక్ నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షుడు అంజా గౌడ్ పూలమాల శాలువులతో సన్మానించారు అనంతరం డిప్యూటీ కమిషనర్ ను సన్మానించిన తాండవాసులు నిజాంపేట్ మండల్ బాల్కం చెల్క తండాగ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి భవాని మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరంలో డిప్యూటీ కమిషనర్ గా పదోన్నతి పొందిన మూడ్ కిషన్ కు గురువారం ఘనంగా సన్మానం చేసిన తాండవాసులు ఉపాధ్యాయులు యూత్ తాండ పెద్దలు మరి వివిధ తాండకు చెందిన అభిమానులు సన్మానించారు డిప్యూటీ కమిషనర్ కిషన్ మాట్లాడు తూ ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను వివరించారు ఇలాంటి ప్రమోషన్ రావడం ఎంతో సంతోషమని ఆయన వ్యక్తం చేశారు ఎందుకంటే పుట్టిన ఊళ్లో సన్మానం చేయడం ఎంతో ఆనందకరంగా ఉంటుందని అన్నారు ఇదంతా కూడా అమ్మవారు సేవలాల్ మహారాజ్ రామారావు మహారాజ్ వారి ఆశీస్సులతో ఇలాంటి ప్రమోషన్ వచ్చిందని అన్నారు అలానే వారం రోజుల క్రితం గ్రూప్ ఫోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ సెలెక్ట్ అయిన గోపాల్ కు సన్మానించారుఈ కార్యక్రమంలో సవాయి సింగ్ జైల్ సింగ్ రూప్ సింగ్ రాములు కిషన్ గోపాల్ గోపి టీచర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

-నవ కలశ అభిషేకం సుదర్శన నరసింహ హోమం
-భక్తులకు ఒగ్గు మురళి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: పుల్లూరు బండ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు పొడిచెట్టి రామకృష్ణమాచార్యులు పొడిసెట్టి శ్రీనివాసచార్యులు కలకుంట్ల నచికేత విజయ్ కుమార్ ప్రద్యుమ్న ల ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారికి పంచామృతాలతో నవ కలశ అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించమన్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించామన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అభిషేకం, నరసింహ హోమంలో దంపతులు ఎవరైనా కూర్చొవచ్చాని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ నాయకుడు ఒగ్గు మురళి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ





కార్యక్రమంలో ఒగ్గు ఒగ్గు గ్రామ నాయకులు జిల్లెల్ల సుధాకర్, పరమేశ్వర్, ఐత నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా బడుగు సాయిలు



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్: తెలంగాణ చేనేత ఐక్యవేదిక దూల్మిట్ట మండల అధ్యక్షునిగా బడుగు సాయిల్ ను నియమించినట్లు చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ గురువారం విలేకరులకు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బడుగు సాయిలు మాట్లాడుతూ చేనేత రంగ సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేయనున్నట్లు తెలిపారు. తన నియమాకానికి సహకరించిన చేనేత ఐక్యవేదిక సంఘం పెద్దలకు సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# సబ్ స్టేషన్ ముట్టడించిన మర్పల్లి గ్రామ రైతులు

## - ఐదు రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ చెడిపోయిన పట్టించుకోని విద్యుత్ శాఖ సిబ్బంది - డబ్బులు ఇస్తే కానీ పట్టించుకోని ఆర్టిషన్ కిషన్ నాయక్ - ఏఈ యాసిన్ అలీ హామీ ఇవ్వడంతో శాంతించిన రైతులు

రేగోడు మేజర్ న్యూస్: వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్ ఫార్మర్ చెడిపోయి ఐదు రోజులు కావస్తున్న మర్పల్లి విద్యుత్ శాఖ ఆర్టిషన్ కిషన్ నాయక్ కు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయన కు డబ్బులు ఇస్తే తప్ప పట్టించుకోడ ని మండల కేంద్రమైన రేగోడు విద్యుత్ సబ్ స్టేషన్ ను మర్పల్లి గ్రామ రైతులు గురువారం బేగరీ రవి, జి అనిల్, బి. చక్రపాణి, ప్రకాష్ ,ప్రేమ్ కుమార్ ,ప్రవీణ్ శ్రీశైలం, సందీప్ దివాకర్, లతో పాటు పలువురు రైతులు సబ్ స్టేషన్ ముట్టడించి బిల్డింగ్ పై ఎక్కి ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ మర్పల్లి విద్యుత్ శాఖ ఆర్టిషన్ కిషన్ నాయక్ కు ఐదు రోజుల నుండి పలుమార్లు ట్రాన్స్ ఫార్మర్ చెడిపోయిందని సమాచారం ఇచ్చిన పట్టించుకోడం లేదని మా పంటలు ఎండిపోతున్నాయని ,పశువులకు కూడా త్రాగడానికి నీళ్లు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ ఫార్మర్ మ-





రమ్మతులు చేసి విద్యుత్ సరఫరా అయ్యేంతవరకు సబ్ స్టేషన్ బిల్డింగ్ పై నుండి దిగేది లేదని భీష్మించి కూర్చున్నారు విద్యుత్ అధికారులు మా సమస్యను పరిష్కరించాలని అప్పటివరకు సబ్ స్టేషన్ నుండి వెళ్లిపోయేది లేదని సబ్ స్టేషన్ వద్ద కూర్చున్నారు. సమాచారం తెలుసుకున్న ఏఎస్ఐ మల్లయ్య ఆయన సిబ్బందితో సబ్ స్టేషన్ వద్దకు వచ్చి నచ్చచెప్పిన తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వెళ్లేది లేదని రైతులు అన్నారు. ఏఈ యాసీన్ అలీ కి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఏఈ ట్రాన్స్ ఫార్మర్ మర్మత్తులు చేయించి విద్యుత్ సరఫరా చేయిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.గ్రామస్తులతో కలిసి ఏఎంసీ డైరెక్టర్ భద్ర రెడ్డి ,విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందించారు.

# గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అభినందనీయం :ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## రుద్రారం గ్రామంలో ఒక కోటి 68 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



పటాన్ చెరు మేజర్ న్యూస్....గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వాములు కావడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలో తోషిబా పరిశ్రమ సహకారంతో కోటి 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పల్లె దవఖాన భవనం, మూడు ఆరో ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం 60 లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రతి పల్లె దవాఖానాలో వైద్యుడు తో పాటు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రుద్రారం గ్రామ అభివృద్ధికి తోషిబా సంస్థ సహకారం అందించడం



అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండు, మండల పంచాయతీ అధికారి హరిశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, రాజు, వెంకన్న, తోషిబా సంస్థ ప్రతినిధి రామకృష్ణ, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన భవనం ప్రారంభోత్సవం

## 2014-2015 విద్యా సంవత్సరంలో కేవలం10 మందితో ప్రారంభమైన నేడు 690 మంది విద్యార్థులతో దిన దిన ప్రవర్ధమాణంగా వెలుగొంతుంది వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పసల సంతోష్

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: వేదం అనేటప్పుడు నాదం వినబడుతుంది వేదం అంటే జ్ఞానం, వినడం ఆలోచించడం నేర్పుతుంది.పసల జోసెఫ్ బాబు,ఆంటోనీ ఫాదర్స్ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలోని నూతన భవనం వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన భవనం ప్రారంభోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పసల బాబు మరియు ఆంటోనీ ఫాదర్స్ హాజరై వారి చేతుల మీదుగా నూతన భవనం ప్రారంభోత్సవం జరిగింది.ఈ సందర్భంగా వేద కరస్పాండెంట్ పసల సంతోష్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యకు చిరునామా వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కుకునూరుపల్లి 2014-2015 విద్యా సంవత్సరంలో కేవలం10 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈపాఠశాల నేడు 690 మంది విద్యార్థులతో దిన దిన ప్రవర్ధమాణంగా వెలుగొంతుంది. పాఠశాల ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికి తల్లిదండ్రుల సహకారం శ్రేయోభిలాషుల,ప్రోత్సాహం,ఉపాధ్యాయుల శ్రమతో వాటన్నింటిని ఎంతో ఓర్పుతో అధిగమించి విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యనందించాలానే కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నాము.నేటి బాలలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే రేపటి పౌరులను ఉన్నతంగా తీర్చిదిద్దగలిగేది తరగతిగది. విద్యార్థి భావి జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి పటిష్టమైన పునాది ప్రాథమిక స్థాయిలోనే



పడాలి. అలాంటి పటిష్టమైన పునాది విద్యార్థుల జీవితంలో పడేవిధంగా నిరంతరంగా శ్రమించటమే వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రత్యేకత గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులతో వ్యయ ప్రాయాసాలను గుర్తెరిగి తక్కువ వ్యయంతో పట్టిష్టమైన విద్యను ఉన్నతమైన ప్రమాణాలతో అందించటం జరుగుతుంది. ప్రస్తుత పాఠశాల భవనంలో కల్పించే వసతుల కంటే కూడా నూతన అధునాతన వసతులను కల్పించుటకు నూతన పాఠశాల భవన నిర్మాణంనకు ప్రణాళికలను రూపొందించుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో బంధవులు శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగి క్రీడా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్...తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిధులు కేటాయించబోతున్నట్లు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న ముత్తంగి గ్రామ పరిధిలో క్రీడా ప్రాంగణం ఎంతో ప్రాధాన్యతమైనదిగా పేర్కొన్నారు. పచ్చి దానితోపాటు వివిధ రకాల క్రీడా కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, గడీల శ్రీకాంత్ గౌడ్, సిల్వరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం, పరిశోధనా రంగాలలో అపార అవకాశాలు

## గీతం ముఖాముఖిలో ఎమోరీ విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా









పటాన్ చెరు మేజర్ న్యూస్...ప్రజారోగ్యం, పరిశోధనా రంగాలలో ఫార్మసీ విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా అపార అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఎమోరీ విశ్వవిద్యాలయ భారతీయ పరిశోధనా, విద్యా ఆవిష్కరణల డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాధును ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో డాక్టర్ నిఖిల్ పలు అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థుల పరిధిని విస్తృతం చేసేందుకు, వారి విద్యా, వృత్తిపరమైన విషయాలలో అంతర్జాతీయ అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.ఎమోరీ విశ్వవిద్యాలయంతో సహకారం కోసం ప్రయత్నిస్తున్నామని, రెండు సంస్థలలో విద్యానుభవాలను పెంపొందించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉమ్మడి పరిశోధనా కార్యక్రమాలు చేపట్టే వీలుందని ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పేర్కొన్నారు. 'మా అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో ఈ పరస్పర చర్య ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది' అని డాక్టర్ దాస్ అన్నారు.ఎమోరీ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐవోన్ ఫోసీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివకుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్ దీనిని సమన్వయం చేశారు.

# నేడు విద్యుత్ నిలిపి వేత

మునిపల్లి : మండలంలోని పెద్ద చెల్మెడ, మన్నాన్ పల్లి, తాటిపల్లి, చిన్నలోని, పెద్దలోని, చీలపల్లి, బేలూరు, గార్లపల్లి, మక్త క్యాసారం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వైర్లకు తగులుతున్న చెట్లను నరికివేస్తున్న కారణంగా ఈ నెల 27న శుక్రవారం నాడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోదారులు తమకు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

# అనుమతులు లేకుండానే అక్రమంగా 50 ఎకరాల్లో చెట్లను నరికివేత

## - స్థానికుల సమాచారంతో ఆడుకున్న ఫారెస్ట్ అధికారి






కొండాపూర్ మేజర్ న్యూస్ : వృక్షో రక్షితి రక్షిత అంటారు పెద్దలు కానీ రోజురోజుకు ఎలాంటి అనుమతులు లేకుండా 50 నుండి వందల ఎకరాల్లో చెట్లను నరికేశారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మనసానిపల్లి గ్రామ సర్వేనెంబర్ 222, 150 తదితర సర్వే నెంబర్లలో దాదాపు 50 నుండి 100 ఎకరాల్లో ఫారెస్ట్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే కలప రవాణా దాదాపు రెండు మూడు సంవత్సరాల నుండి జరుగుతుంది. గ్రామ స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఫారెస్ట్ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా నరికిన చెట్లను లారీ వాహనం నెంబర్ ఏ.పీ 29 టిబి8537 వాహనంలో అర్థ రాత్రుల్లో (వేప,నమిలినేర,తుమ్మ)తదితర చెట్లను నరికినట్లు పరిశీలించి నరికేసిన నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని విచారణ తర్వాత పూర్తి విచారణ చేసి పెనాల్టీ వేయడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి ఒక ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లయితే ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెనాల్టీ ఎంత వేశారో పూర్తి వివరణ రావాల్సి ఉంది.

# కామ్రేడ్ కెవల్ కిషన్ 64వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు




దుబ్బాక అర్సి. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక లొ కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన మట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిజం అజేయమని కష్టజీవుల ను ఐక్యం చేసి బలమైన పోరాటాలు నిర్వహించిన గొప్ప త్యాగధనుడు కేవల్ కిషన్ అని కొనియాడారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని జీవితాన్ని సైతం త్యాగం చేసి ప్రజల కొరకు పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడన్నారు. కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కొరకు అనుసరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే విధానాలు కాకుండా ధనవంతుల ప్రయోజనం నెరవేర్చే విధానాలు అనుసరిస్తున్నారని కులాలు మతాల పేరుతో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ఐక్యతకు లౌకిక తత్వానికి విఘాతం కలిగిస్తున్నారని నాడు ప్రజలందరినీ ఐక్యం చేసి కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా రజాకార్ల పీడన నుండి పోరాటం చేసి విముక్తి చేసిందని కానీ నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజలను విడదీసి సమస్యల వలయంలో చిక్కుకునే విధంగా పేదలపై భారాలు వేస్తూ పెట్టుబడుదారులు కార్పోటి శక్తులు భూస్వాములకు అనుకూల విధానాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమించాల్సిన అవసరం ఉందని అప్పుడు మాత్రమే కేవల్ కిషన్ కి నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి కంపెళ్ళి భాస్కర్ నాయకులు సాజిద్ మెరుగు రాజు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు..పాపిష్టి పాలన.!

**-అక్రమ అరెస్టులతో మోసం చేస్తున్న రేవంత్ సర్కార్**

**-బీఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అని చెప్పి ధగా పాలన చేస్తూ..బిఆర్ఎస్ పార్టీ టార్గెట్ గా చేసుకొని అక్రమ అరెస్టులతో భయపెడుతూ రాష్ట్రాన్ని ఏలాలని చూస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రోజుకో కొత్త డ్రామాకు తెరతీస్తూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలకు చేసే పనులకు అసలు పొంతన లేకుండా ఉందని, ప్రజాపాలనలో ప్రశ్నించడమే తప్పుగా పరిగణిస్తూ బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయించడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తూ బయపెట్టాలని చూస్తే బయపడేవాళ్ళు ఎవరు లేరన్నారు. బెదిరింపులకు పాల్పడుతూ అక్రమా అరె- స్టులు చేస్తూ పాలన కొనసాగిస్తానంటే స్వతంత్ర భారతదేశంలో ఎవరు సహించరని అధికారం ఏ ఒక్కరి స్వంతం కాదన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. అనాతి కాలంలో రేవంత్ రెడ్డి సీఎం పదవి ఊడడం ఖాయమని, అందుకు మీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులే సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ములకల కనకరాజు, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్,మహేష్,లింగం ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి



కొండపాక మేజర్ న్యూస్: పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మండల పార్టీ అధ్యక్షులు వాస రీ లింగ రావు అన్నారు గురువారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన బసవరాజు పోచవ్వ జక్కుల లక్ష్మి కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు పేదల అప్పన్న అత్తంగా సీఎం సహాయనిది ఎంతో తోడ్పడుతుందని వారి కుటుంబాలకు ఆర్థిక స్థోమతతో పాటు కార్పొరేట్ వైద్యం అందుతుందని దీనివల్ల ప్రతి పేదవాడు అనారోగ్యానికి గురి అయిన ఆర్థిక స్తోమతతో బాధపడకుండా వైద్యం చేయించుకుంటున్నారని ఆయన అన్నారు పోచమ్మ కుటుంబానికి 60 వేల రూపాయల చెక్కు జక్కుల లక్ష్మి కుటుంబానికి 13 వేల రూపాయల చెక్కులు అందజేశారు పేదల కొరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు సకల జనులకు ఆనందాన్ని నింపే పార్టీ ఇందిరమ్మ రాజ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్ పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ గ్రామ మాజీ సర్పంచ్ మహాదేవ్ చిరంజీవి అఖిల్ శ్రీనివాస్ కనకారావు భాస్కర్ నరేందర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సంబంధిత లబ్ధిదారునికి గురువారం నాడు తన క్యాంపు కార్యాలయంలో కౌడిపల్లి గ్రామానికి చెందిన ఓబలాషి సత్యనారాయణ గౌడ్ కు 60 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రం వెంకటేష్ గౌడ్,పుండరీకం గౌడ్, మాటూరి శాఖయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగీతం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలోనీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, గౌరవనీయులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు రాయికోడ్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మరియు యువ నాయకులు రాజు కురుమ,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూస,సీనియర్ నాయకులు వీరేశం, పాండు,అనిల్, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, కేక్ కట్ చేసి తినిపించారు,సంఘం పెద్దలు వారిని శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి, ప్రేమ, కరుణల, తో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన దయామయుడు, ప్రేమ భావాన్ని, సేవా తత్వరతను, బోధించిన క్రీస్తు జన్మదినం యావత్ మానవ జాతికి సంతోషకరమైనది గా ఆయన మాట్లాడారు ఈయొక్క కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీ మణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిరూర్ గ్రామంలో లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాసిత్ పటేల్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ గ్రామంలోనీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, రాయికోడ్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ బాసిత్ పటేల్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, కేక్ కట్ చేసి తినిపించారు,సంఘం పెద్దలు వారిని శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి, ప్రేమ, కరుణల, తో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన దయామయుడు, ప్రేమ భావాన్ని, సేవా తత్వరతను, బోధించిన క్రీస్తు జన్మదినం యావత్ మానవ జాతికి సంతోషకరమైనది గా ఆయన మాట్లాడారు ఈయొక్క కార్యక్రమంలో సయ్యద్ బాసిత్ పటేల్, ప్రభాకర్ ,శాంతన్న, శీను, రమేష్ , నాగేష్, బాల్ రాజ్, భాస్కర్ మరియు క్రైస్తవ సోదర సోదరీ మణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ ఘనమైన చరిత్ర కలది : పాలబిందెల శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీపీఐ పార్టీ ఘనమైన చరిత్ర కలదని, పెట్టుబడిదారులకు, భూస్వాములకు, దొరలకు, గుండాలకు వితిరేకంగా పోరాడిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీదని సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ గుర్తు చేశారు. గురువారం బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద అలాగే నిజాంపేట్ రాజధాని స్కూల్ వద్ద భారత కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక శతబ్ది ఉత్సవాలు సీపీఐ నిజాంపేట్ శాఖ కార్యదర్శి ఆశీ యాదయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు వెంకటరమయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అధితిగా సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సీపీఐ నాయకులు జగన్నాధం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ 26 ఉత్తరప్రదేశలోని కాన్పురులో అధికారికంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదలు, కార్మికులు, కర్శకుల, పక్షాన భారత దేశంలో నిలబడిన ఒకేఒక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ పాలకులు కన్పూర్ లోని మీరట్లో కుట్రపన్ని 33 మంది కమ్యూనిస్టులపై కేసులు పెట్టి జైలు శిక్ష విధించారని అన్నారు. గతంలో పెట్టుబడిదారులు టాటా, బిర్లాలకు ప్రస్తుతం ఆధాని, అంబానీ పెట్టుబడిదారి విధానాలకు వెతిరేకంగా పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు. ఈ భారత కమ్యూనిస్ట్ పార్టీ చరిత్ర అంత త్యాగలతో కూడుకున్న చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీదని అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్రరాజేశ్వరావు, కామ్రేడ్ సుందరయ్య, కామ్రేడ్ అజయ్, కామ్రేడ్ బసవ పున్నయ్య, ఇప్పుడు వున్నా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఇలాంటి మహా నాయకులు అనేక త్యాగాలు చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నీబంచ్చన్ దొర నీకాళ్లు మొక్కుతా అనే దొరల పెత్తందారుకి వ్యతిరేకంగా బందుకులు చేతిలో పట్టి పోరాడిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి వుందని అన్నారు. కమ్యూనిస్ట్ పార్టీని లేకుండా చేయాలనీ పెట్టుబడిదారులు అనేక మంది ప్రయత్నలు చేశారు కానీ కమ్యూనిస్ట్ పార్టీ భూమి, ఆకాశం ఉన్నని రోజులు అజయంగా ఉంటుందని అన్నారు. పోరాడితే పోయేదిమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని నినాదని సాకారం చేసేవిధంగా పేద ప్రజలని, కార్మికులను కర్షకులను, రైతులను, మహిళలను అనేక సంఘాలను సమీకరించి భవిషత్తు పోరాటాలు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరడం జరిగింది. అనంతరం నిజాంపేటకు సంబందించిన సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ జగన్నాధం, కామ్రేడ్ వెంకటరమయ్య, కామ్రేడ్ బ్రహ్మానందం, కామ్రేడ్ ఖాసీం, కామ్రేడ్ చెన్నరెడ్డి లకు సన్మానం చేశారు. ఈ శతాబ్ది ఉత్సవల సందర్బంగా నియోజకవర్గం వ్యాప్తంగా వంద మంది సీనియర్ నాయకులు, పోరాటాయోధులకు సీపీఐ ఆధ్వర్యంలో సన్మానం చేయాలి నిర్ణహించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాజీ వారు మెంబర్ ఢిల్లేశ్వర్ రావు, వాసు, దుర్గయ్య, మోహన్ రెడ్డి, పరమేష్, జితేందర్,నర్సమ్మ, మల్లమ్మ, పదమ్మ, శారదా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ముందే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

**- ముఖ్యమంత్రి మాదిగల పక్షాన మాట్లాడు తున్నారు : మాలమహానాడు, జాతీయ అధ్యక్షులు. వి ఎల్ రాజు.**

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : తెలంగాణ లో వర్గీకరణ జరిగిన తరువాతే. ఎస్సీ. ఎస్టీ. బీసీ బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ కోసం నోటిఫికేషన్ లు ఇస్తామని. అంతవరకు ఎటువంటి నియామక భర్తీ కి నోటిఫికేషన్ లు ఇవ్వమని సీఎం,రేవంత్ రెడ్డి ప్రకటించాడాన్ని మాలమహానాడు జాతీయ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం జరిగిన కేంద్ర కమిటీ సమావేశం లో జాతీయ అధ్యక్షులు. డాక్టర్. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, సీఎం రేవంత్ విధానం రాజ్యాంగ వ్యతిరేకమైనదన్నారు. అలాంటి నిర్ణయం ను తక్షణమే ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత పదేళ్లు గా, 15 వేలకు పైగా బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ కాకుండా ఉండటంవల్ల
ఎస్సీ. ఎస్టీ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారని, ఆత్మ హత్యలు కు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. %వీ=ూా% తో కుమ్మక్కు అయిన సీఎం రేవంత్ రెడ్డి బ్యాక్ లాగ్ పోస్టు భర్తీ చేయకుండా తప్పించు కుంటున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల జీవితాలు తో చెలగాటం ఆడితే
రేవంత్ రెడ్డి కి. కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ లో రాజకీయ సమాధి కడతామని,హెచ్చరించారు. రాష్ట్ర%ూా% లో వర్గీకరణ జరిగితే, మాలల తిరుగుబాటు చేస్తారని డాక్టర్. వి. ఎల్. రాజు హెచ్చరి%ూా%చారు. ఈ



సమావేశం లో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. జాతీయ గౌరవ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్. మాల మహానాడు, తెలంగాణ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, నక్కా. దేవేందర్ రావు, మహిళ విభాగం జాతీయ అధ్యక్షురాలు %జ౧%. రోజలీలా.జాతీయ కౌన్సిల్ సభ్యులు నీరటి శంకర్. దళిత బహుజన పార్టీ, గ్రేటర్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్. సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారావు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం..పరిశోధనా రంగాలలో అపార అవకాశాలు

## గీతం ముఖాముఖిలో ఎమోరీ విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజారోగ్యం ,పరిశోధనా రంగాలలో ఫార్మసీ విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా అపార అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఎమోరీ విశ్వవిద్యాలయ భారతీయ పరిశోధనా, విద్యా ఆవిష్కరణల డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా అన్నారు .గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ ను ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భం గా ఫార్మసీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి లో డాక్టర్ నిఖిల్ పలు అంతర్దృష్టు లను పంచుకున్నారు. విద్యార్థుల పరిధిని విస్తృతం చేసేందుకు, వారి విద్యా, వృత్తిపరమైన విషయాలలో అంతర్జాతీయ అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.
ఎమోరీ విశ్వవిద్యాలయంతో సహకారం కోసం ప్రయత్నిస్తున్నామని, రెండు సంస్థలలో విద్యానుభవాలను పెంపొందించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉమ్మడి పరిశోధనా కార్యక్రమాలు చేపట్టే వీలుందని ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పేర్కొన్నారు. 'మా అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో ఈ పరస్పర చర్య ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది' అని డాక్టర్ దాస్ అన్నారు.
ఎమోరీ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐవోన్ ఫోసీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివకుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్ దీనిని సమన్వయం చేశారు.



# శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : శంభీపూర్ కార్యాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్, బాలరాజు, నరసింహలు గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో జనవరి 19వ తేదీన జరగనున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### క్రీడాకారులు ఓటమిని సవాలుగా స్వీకరించాలి : కాసాని జ్ఞానేశ్వర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆటలో గెలుపోటములు సహజమని, ఓటమిని సవాలుగా స్వీకరిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాసాని జ్ఞానేశ్వర్ క్రీడాకారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల హకీంపేట్ మైదానంలో స్వర్గీయ కాసాని జగదాంబ కాసాని కృష్ణ ముదిరాజ్ జ్ఞాపకార్థం జరిగినటువంటి 50వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మహిళా కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు ముగిసాయి. 33 జిల్లాల నుండి పాల్గొన్నటువంటి కబడ్డీ జట్లు గత మూడు రోజులుగా హెూరా హెూరీగా తలపడ్డాయి. ప్రథమ స్థానంలో రంగారెడ్డి జట్టు విజేతగా నిలువగా, ద్వితీయ స్థానంలో నల్గొండ, తృతీయ స్థానంలో వనపర్తి, కరీంనగర్ జిల్లా జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ పోటీలు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందులోను మేడ్చల్ జిల్లాలో జరగడం అభినందనీయమని అన్నారు. గెలిచినటువంటి జట్టుకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్మన్ రాజేశ్వరి, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# 28న రవీంద్రభారతిలో పీవీ మెమోరియల్ అవార్డు 2024 ప్రదానోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 28న రవీంద్రభారతిలో పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు 2024 ను తెలంగాణ ప్రజా కవి, సాహితీవేత్త కాలోజి నారాయణరావుకు అందజేస్తున్నామని పివీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ డాక్టర్ టి హనుమాన్ చౌదరి, విశ్రాంత ఆర్టిఐ కమిషనర్ పోలా విజయబాబు, సి ఎస్ బి ఐ ఎస్ అకాడమీ డైరెక్టర్ ఎం బాల లత, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి అనిల్ కుమార్ లు మాట్లాడారు. సాహితీ మూర్తి, భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు ప్రజలందరూ గర్వించదగిన వ్యక్తి అని కొనియాడారు. మహనీయుని అవార్డు కాలోజీ నారాయణరావుకు అందజేయడం శుభ పరిణామం అన్నాడు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ఈ అవార్డు ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ, ఇతర ప్రముఖులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

# ఎస్సై సాయికి కడసారి వీడ్కోలు:శోక సంద్రోహంలో కొల్చారం

కొల్చారం మేజర్ న్యూస్: ఎస్సై సాయి మరణ వార్త విన్న కొల్చారం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి శోక సంద్రోహంలో తల్లిదండ్రి బంధువులు స్నేహితులు కొల్చారం గ్రామస్తులు. ఎస్సై సాయి అందరితో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండేవాడు. చిన్నప్పటి నుంచి కష్టపడే పెరిగిన వ్యక్తి. ఇటీవల అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఎస్సై సాయి తో పాటు మహిళా కానిస్టేబుల్ ఓ ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ శవాలపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు వారిద్దరి ని కాపాడడానికి ఎస్సై సాయి చెరువులో దూకినట్టు ,తెలుస్తుంది మృతుల్లో మహిళా కానిస్టేబుల్ కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు కామారెడ్డి జిల్లాలో కలకలం రేపుతున్న సంఘటన. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ ఎస్సైగా సాయికుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఎస్సై సాయి కుమార్. అడ్డూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో



ఎస్సై తో పాటు కంప్యూటర్ ఆపరేటర్ బిబిపేట పోలీస్ స్టేషన్లో పనిచేసే మహిళా కానిస్టేబుల్ ముగ్గురి శవాలు వెతికి తీశారు. ఎస్సై సాయి మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో సిగ్నల్ ఆధారంగా ఎల్లారెడ్డి పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో ఎస్సై సాయి కారు కారులో ముగ్గురి చెప్పులు కనిపించడంతో



అనుమానం వచ్చి పక్కనే ఉన్న చెరువులో గచీతగాల్ల సహాయంతో ముగ్గురి శవాలను వెతికి తీశారు ఎస్సై సాయి శవానికి పోస్టుమార్టం నిర్వహించి సాయి సొంత గ్రామమైన కొల్చారం పంపించారు శోక సంద్రోహం మధ్యన సాయికి కడసారి వీడ్కోలు పలికారు స్థానిక కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తోపాటు సాయి విధులు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ సిబ్బంది సాయి స్నేహితులు పూర్వం విధులు నిర్వహించిన సహ ఉద్యోగులు పూలమాల వేసి సెల్యూట్ సమర్పించారు.

# బీఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్ట్

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ను అక్రమంగా అరెస్టుచేయడం అప్రజాస్వామికం అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈరోజు ఉదయం ఎటువంటి నోటీసుల జారీ చేయకుండా ఇంట్లోకి చొరబడి బలవంతంగా అరెస్టు చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ను ఈరోజు మాజీ మార్కేట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ , సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి లతో కలిసి వారి అరెస్ట్ను ఖండించారు . బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్న ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన బాద్యత %ంఎ ౕ% కమీషన్ చైర్మన్గా చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కేవలము చెత్త కాగితాలకె పరిమితమైన కమీషన్ ను ఎటువంటి ఫిర్యాదులు పరిష్కారం లేకుండా కుప్పలుగా ఉన్న అన్ని సమస్యలును పరిష్కరించి %ంఎ ౕ% కమీషన్ పట్ల ఒక భరోసా నమ్మకం కలిపించిన మంచి నాయకు డు ఎర్రోళ్ల శ్రీనివాస్ అని గుర్తు చేశారు.

అదే విదంగా వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారమ-తో మంత్రి హరీష్ రావు గారి నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో కీలకంగా పని చేస్తూ గణనీయంగా మార్పులు తీసుకురావడంలో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత ఏ పిలుపు ఇచ్చిన అటు ఉద్యమంలో అటు గత కేసీఆర్ ప్రభుత్వంలో నేడు ప్రతిపక్షములో నిరంతరం ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే వ్యక్తి ఎర్రోళ్ల అని అన్నారు . రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్న ప్రతి ఒక్కరిపై ఏదో విదంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అని అనడానికి సాక్ష్యం ఈ అక్రమ అరెస్టు లేనని తెలిపారు. ప్రజా పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని అన్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారని అన్నారు. రోజురోజుకూ కాంగ్రెస్ పై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యతిరేఖాతాను ఎలా ఆపాలో తెలియక ప్రధాన ప్రతిపక్షాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై సర్వశక్తులు ఒడ్డుతున్నారని అన్నారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతి కాంగ్రెస్ తీసుకొస్తుందని మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు అని ,ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాయకులు ఉమర్, బైరం శివకుమార్, మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కారులో రూ. 10 లక్షలు దొంగలించిన దొంగలు దొరికింద్రు



మనిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుదేరా చౌరస్తాల గల తాజ్ దాబా వద్ద ఈనెల 16న ఓ కారులో ఉన్న దొంగలు సీసీ కెమెరాల ఆధారంగా దొరికింద్రు ఎందుకు సంబంధించి సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ కొండపూర్ సిఐ వెంకటేష్ మునుపల్లి ఎస్సై రాజేష్ నాయక్ లు సర్కిల్ పిఎస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు ఈనెల 16న హైదరాబాద్ కు చెందిన అబ్దుల్ వాజిద్ తన స్నేహితుల తో కలిసి బసవ కళ్యాణ్ బ్రీజా కారులో వెళ్తుండగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో గల తాజ్ దాబా వద్ద భోజనం చేసేందుకు దిగారు కారులో ఉన్న రూపాయలు 10 లక్షలు ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారు బాధితుడు అబ్దుల్ తన డబ్బులు పోయాయని మునిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేశాడు దీంతో విచారణ చేపట్టిన సీఐ వెంకటేష్ ఎస్సై రాజేష్ నాయక్ సీసీ కెమెరాలను పరిశీలించి హైదరాబాద్కు చెందిన దొంగలు అలీ ఖురేషి అబ్దుల్ వహీద్ మహమ్మద్ రహీంఖాన్లుగా గుర్తించారు తామే కారులో ఉన్న రూ. 10 లక్షలు దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో దొంగలను రిమాండ్ కు తరలించి దొంగలించిన నగదును బాధితునికి అందించారు రాజేష్ నాయక్ పోలీస్ సిబ్బంది రామకృష్ణ, హనీఫ్, పాండు సునీల్ లను సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో

## మనుస్మృతి దహనం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుండి ర్యాలీగా వచ్చి కొత్త బస్టాండ్ వద్ద గురువారం మనుస్మృతి పుస్తకాన్ని దహనం చేయడం జరిగింది. ఈ సందర్బంగా మనుస్మృతి వద్దురా రాజ్యాంగం ముద్దురా రాజ్యాంగం వర్ధిల్లాలి.. మనుస్మృతి డౌన్ డౌన్.. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. అమిత్ షా రాజీనామా చేయక పోతే పీఎం మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ కన్వీనర్ బీరయ్య యాదవ్, సీనియర్ దళిత నాయకులు బీ నాగయ్య, పల్లె సంజీవయ్య అంబేద్కర్, అడ్వాకేట్ సుదర్శన్,జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్,లక్ష్మయ్య, మైనారిటీ నాయకులు ఖాదర్ సాబ్,కురుమ యూత్ అధ్యక్షులు రమేష్ గిరిజన నేత జైపాల్ నాయక్,ప్రకాష్ రాథోడ్, బీసీ నాయకులు వడ్ల సంగమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఉదయ్, శేఖర్, శ్రీనిధి, కుట్టి ఈ కార్యక్రమంలో దళిత, బీసీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి

## మహా పడి పూజ మహోత్సవం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలం ఈశ్వర పురం లో బక్క బలరాం గురుస్వామి ఆధ్వర్యంలో ధర్మ శాస్త్ర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సప్తప్రకారయుత దుర్గాభవాని దేవాలయంలో బ్రాహ్మశ్రీ గంగాధరశర్మ నిర్వహణలో జరిగిన మహాపడి పూజ మహోత్సవం లో ముఖ్య అతిథిగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘనంగా జరిగిన అయ్యప్ప పూజా మహోత్సవంలో అయ్యప్ప గురు స్వాములు అయ్యప్ప స్వాములు భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యామ్ వద్ద గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...హావేలీ ఘనపూర్ మండలం కుచన్ పల్లి కి చెందిన కొజ్జాపురం వెంకటి (43) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం విందు నిమిత్తం ఏడుపాయలకు కుటుంబీకులతో కలిసి వచ్చారు. కుటుంబీకులు చెక్ డ్యామ్ సమీపంలో టెంట్ వేసుకొని వంటలు చేస్తుండగా వెంకటి స్నానం చేసేందుకు చెక్ డాం వద్దకు వెళ్లాడు. స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. కుటుంబీకులు విషయం తెలుసుకొని గజ ఈతగాలతో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.